మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 28
పేజీలు :3
గురువారం 14.08.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in





# ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

- అలుగుపారుతున్న చెరువులు
- అల్పపీడన ప్రభావంతో జిల్లాల్లో జోరు వానలు

**టీ మీడియా,ఆగష్టు 13,హైదరాబాద్ బ్యూరో :** బంగాళఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో జిల్లాల్లోనూ వరుణుడు ప్రతాపం చూపిస్తున్నాడు. జోరు వానలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీవర్షాలతో చెరువులు అలుగుపారుతున్నాయి. మరో రెండురోజులు వర్షాలున్నాయనే వాతావరణశాఖ హెచ్చరికలతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రాజెక్టుల వద్ద ప్రవాహం ఉధృతిగా ఉన్నందున వాగుల్లోకి చేపల వేట, పశువులు మేపేందుకు వెళ్లొద్దని అధికారులు సూచిస్తున్నారు. సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్? జారీ చేశారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురంభీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ వార్నింగ్ జారీ చేశారు. అత్యధికంగా సూర్యాపేట జిల్లాలోని మోతె మండలంలో మామిల్లగూడెంలో 100.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

రాష్టంలో పలు జిల్లాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాను ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు అతలాకుతలం చేశాయి. చెరువులు, కుంటలు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. హనుమకొండ జిల్లా పరకాలలో చలివాగు, కంటాత్మకూరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. త్రినగరిలోని పలు కాలనీలు ఇంకా వరద ముంపులోనే ఉన్నాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలకు వరంగల్ మహా నగర పాలక సంస్థ అల్పాహారం సహా భోజనాన్ని అందిస్తోంది.వరంగల్ జిల్లా: ఆకేరు వాగులో పడి పశువుల కాపరి గల్లంతు పర్వతగిరి మం. నారాయణపురంలో నిన్న ఆకేరు వాగులో పడి వ్యక్తి గల్లంతు2 రోజులుగా జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు



## కోదండరామ్, ఆలీఖాన్ ఎమ్మెల్సీల నియామకాలపై
# సుప్రీంకోర్టు స్టే
### ప్రమాణస్వీకారాన్ని తప్పుబట్టిన సుప్రీంకోర్టు

**టీ మీడియా,ఆగష్టు 13,హైదరాబాద్ బ్యూరో :** కోదండరామ్, అమీర్? ఆలీఖాన్?లకు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. వీరిద్దరి? ఎమ్మెల్సీల నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. నియామకాలను నిలిపివేస్తూ తీర్పు వెలువరించింది. ఎమ్మెల్సీలుగా వారి ప్రమాణస్వీకారాన్ని తప్పుబట్టింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణ స్వీకారం చేయడం తప్పని వెల్లడించింది. వీరి నియామకాలపై బీఆర్?ఎస్ నేతలు దాసోజ్? శ్రవణ్?, సత్యనారాయణ పిటిషన్ దాఖలు చేశారు.గత బీఆర్?ఎస్ ప్రభుత్వంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్?, సత్యనారాయణను ప్రతిపాదించగా

3లో..



## పాఠశాలలకు సెలవులు
### -పలు జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు

**టీ మీడియా,ఆగష్టు 13,హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలోని పలు జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలకు కలెక్టర్లు సెలవులు ప్రకటించారు. సంగారెడ్డి జిల్లాలో గురువారం పాఠశాలలు, కళాశాలలకు భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ ప్రావీణ్య సెలవులు ప్రకటించారు. అలాగే, వికారాబాద్ జిల్లాలోని పాఠశాలకు గురు, శుక్రవారాల్లో సెలవులను ప్రకటిస్తూ ప్రతీక్ జైన్ ఆదేశాలు జారీ చేశారు. వికారాబాద్ జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముద్దురుచింతంపల్లి సమీపంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జిల్లావ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా నస్కల్ వాగు, బూరుగుపల్లి వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పరిగి, వికారాబాద్, నస్కల్ మీదుగా రాకపోకలను అధికారులు నిలిపివేశారు .ఆటోలు, బస్సులు, బైక్‌లు అటువైపుగా వెళ్లకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అలాగే, నల్గొండ జిల్లా త్రిపురారంలో ఐదుగంటల నుంచి ఎడతెరిపి లేని వర్షం కురుస్తున్నది.

3లో..



## తెలంగాణలో టూరిస్ట్ పోలీస్
### - వెల్లడించిన డీజీపీ జితేందర్

**టీ మీడియా,ఆగష్టు 13,హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో కొత్తగా పర్యాటకుల భద్రత కోసం త్వరలో టూరిస్ట్ పోలీస్ వ్యవస్థను తీసుకురానున్నట్లు డీజీపీ జితేందర్ ప్రకటించనున్నారు. తెలంగాణ టూరిజంశాఖ, పోలీస్‌శాఖల మధ్య సమన్వయ సమావేశం బుధవారం డీజీపీ కార్యాలయంలో జరిగింది. టూరిజం శాఖ స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, శాంతి భద్రతల అడిషనల్ డీజీపీ మహేశ్ ఎం భగవత్, టూరిజం శాఖ ఎండీ వల్లూరు క్రాంతి, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ సీహెచ్ ప్రియాంక, ఇతర పోలీసు అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ తొలి దశలో టూరిజం శాఖకు అవసరమైన 80 మంది పోలీసు సిబ్బందిని త్వరలో కేటాయిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 27న జరగనున్న వరల్డ్ టూరిజం డే సందర్భంగా టూరిస్ట్ పోలీసుల వ్యవస్థ సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనంతగిరి, సోమశిల, రామప్ప, యాదగిరిగుట్ట, పోచంపల్లి, నాగార్జునసాగర్, బుద్ధవనం, భద్రాచలం, అమ్రాబాద్ తదితర ప్రాంతాలలో టూరిస్ట్ పోలీసులు పని చేస్తారని అన్నారు. రాష్ట్రంలో టూరిజం

3లో..




## రాష్ట్రంలో భారీ వర్షాలు
### - అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
### -లోతట్టుప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు

**టీ మీడియా,ఆగష్టు 13,అమరావతి బ్యూరో:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. భారీవర్షాల సూచనతో ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలువలు, వాగుల నుంచి కృష్ణాలోకి వచ్చే వరదనీటిపై అప్రమత్తం కావాలన్నారు. ప్రవాహం పెరుగుదలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రకాశం బ్యారేజ్ దిగువప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. లోతట్టుప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటి తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు. ఎగువ నుంచి వస్తున్న నీటితో సోమశిల, కండలేరు ప్రాజెక్టులు నింపాలని సూచించారు. వరదనీటిని సముద్రంలోకి పోనీయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు.సీఎం చంద్రబాబు సూచన మేరకు హోం మంత్రి అనిత కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్

3లో..

## తెలంగాణవాసులకు
# రెడ్ అలర్ట్



- రాష్ట్రమంతటా భారీవర్షాలు
- ఇళ్ల నుంచి బయటకు రావొద్దని హెచ్చరికలు

3లో..

# రోడ్డు ప్రమాదంలో సింగరేణి ఉద్యోగి మృతి

**టీ మీడియా, ఆగస్టు 13, రామకృష్ణాపూర్:**మందమర్రికి చెందిన సాయి వెంకటేష్ తండ్రి బానయ్య వయసు 27, సాయి సింగరేణి ఉద్యోగి, ఆర్కె-7 మైన్ లో ఉద్యోగం చేస్తున్నాడు.తన బైక్ మీద పని నిమిత్తం మంచిర్యాలకు వెళ్లి పని అనంతరం రాత్రి తిరుగు ప్రయాణంలో తన బైక్ మీద వస్తుండగా మార్గం మధ్యలో బొక్కలగుట్ట వద్ద గల నేషనల్ హైవే రోడ్డు దగ్గర గల గాంధారి మైసమ్మ దేవాలయం వద్దకు రాగా అక్కడ ఆగి ఉన్న లారీ డ్రైవర్ అజాగ్రత్తగా ఎలాంటి పార్కింగ్ లైట్స్, ఇండికేటర్స్ వెయ్యకుండా రోడ్డు మీద ఆపడంతో,సాయి వెంకటేష్ తన బైక్ నడుపుతూ అట్టి లారీనీ ఢీ కొట్టడంతో



తీవ్రగాయలు అవడంతో అతన్ని మంచిర్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చగా చికిత్స పొందుతూ చనిపోయాడని ఆర్కేపి ఎస్సై తెలిపారు.ఇట్టి సంఘటన మీద మృతుడి బావ ఇచ్చిన దరఖాస్తు మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# సినిమా, వినోద రంగంలో నైపుణ్య కోర్సులు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**టీ మీడియా,ఆగష్టు 13, పెద్దపల్లి :**సినిమా/వినోద రంగంలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు అందిస్తున్నామని ఆసక్తి గల వారు జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో కోరారు.నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో 3 నెలల పాటు సినిమాటోగ్రఫీ,వీడియో ఎడిటింగ్,సౌండ్ రికార్డింగ్, డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ స్కిల్,డిజిటల్ డిజైన్,సోషల్ మీడియా మేనేజ్మెంట్ కోర్సులలో నైపుణ్య



శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి కోర్స్ కు 10వ. తరగతి ఉత్తీర్ణత ఉండాలని అన్నారు.3 నెలల పాటు జరిగే కోర్సు కు 25 వేల రూపాయల ఫీజు,20 వేల రూపాయల హస్టల్ ఫీజు ఉంటుందని,హైదరాబాద్ కొండాపూర్ లోని న్యాక్ అకాడమీలో శిక్షణ ఉంటుందని అన్నారు.ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కోర్సుపట్ల ఆసక్తి గలవారు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో రూమ్ నెంబర్ 225 లో గల జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో సంబంధిత ధృవ పత్రాలతో తమ పేర్లు నమోదు చేసుకోవాలని , కోర్సు పట్ల ఆసక్తిగల అభ్యర్థులకు ఫీజు లో కొంత భాగం కలెక్టరేట్ నిధుల నుంచి సబ్సిడీ కింద అందించడం జరుగుతుందని ఆ కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కోదండరామ్, ఆలీఖాన్ ఎమ్మెల్సీల నియామకాలపై

# సుప్రీంకోర్టు స్టే

### ప్రమాణస్వీకారాన్ని తప్పుబట్టిన సుప్రీంకోర్టు

అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు. దీంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. కాగా 2024 జనవరి 13న కాంగ్రెస్? ప్రభుత్వం కోదండరామ్?, అమీర్? ఆలీఖాన్ పేర్లను ఎమ్మెల్సీల అభ్యర్థిత్వాలకు పంపగా గవర్నర్ వాటిని ఆమోదించారు. గవర్నర్? నిర్ణయంపై దాసోజ్? శ్రవణ్?, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. కోదండరామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. మరోసారి కోదండరామ్, అలీఖాన్ పేర్లను గవర్నర్?కు పంపగా ఆమోదించడతో వారు ఎమ్మెల్సీలుగా నియమితులైయ్యారు. గవర్నర్ నిర్ణయంపై శ్రవణ్, సత్యనారాయణ ఆగస్టు 4న సుప్రీంకోర్టుకు వెళ్లారు. గవర్నర్? కార్యాలయం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్? దాఖలు చేసింది. విచారణ జరిపిన సుప్రీంకోర్టు కోదండరామ్?, అమీర్ ఆలీఖాన్ ప్రమాణాస్వీకారాన్ని తప్పుబట్టింది.

**మధ్యంతర ఉత్తర్వులను సవరించిన సుప్రీంకోర్టు**

తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటు గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయడాన్ని తప్పుబట్టింది. దానికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేస్తామని జస్టిస్? విక్రమ్?నాథ్?, జస్టిస్? సందీప్? మెహతా ధర్మాసనం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుపై బీఆర్?ఎస్ నేత దాసోజ్ శ్రవణ్ స్పందించారు. గతంలో ఇచ్చిన ఆదేశాలను సవరిస్తున్నట్టు సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. వ్యక్తులకు లాభం జరగడం ప్రధానం కాదన్న ఆయన, వ్యవస్థకు లాభం జరగాలని చెప్పారు.

**ఎక్స్‌లో స్పందించిన కేటీఆర్**

సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్‌కు చెంపపెట్టని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. గతంలో గవర్నర్ వ్యవస్థను బీజేపీ దుర్వినియోగం చేసి, బీఆర్ఎస్ పంపిన ఇద్దరు ఎమ్మెల్సీ ప్రతిపాదనలకు అడ్డుపడిందని, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఆ ప్రక్రియ పెండింగ్‌లో ఉండగానే మరో ఇద్దరి పేర్లను సిఫారసు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని ఆరోపించారు.

# పాఠశాలలకు సెలవులు

### -పలు జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు

సూర్యాపేట జిల్లా కోదాడలో నాలుగు గంటల నుంచి ఏకధాటిగా వర్షం పడుతుంది. వాగులు, వంకలు ఉప్పొంగుతున్నాయి. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు ఖాళీ చేయించారు. అంతరగంగా వాగు ప్రవహిస్తున్నది. కోదాడ మండలం తొగర్రాయి, కూచిపుడి వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. రెడ్లకుంట-కూచిపూడి రహదారిపై నుంచి వాగు నీరు ప్రవహిస్తుంది. వాగు దాటేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. భారీ వర్షాల దృష్టా అధికారులు జిల్లాలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ 62814 92368 నెంబర్‌లో సంప్రదించాలన్నారు. మెదక్ జిల్లాలోనూ 9391942254 నంబర్‌తో కంట్రోల్ రూమ్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. వనపర్తిలో 08545-220351/233525 నంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటైంది.

# తెలంగాణలో టూరిస్ట్ పోలీస్

### - వెల్లడించిన డీజీపీ జితేందర్

అభివృద్ధి చెందేందుకు పోలీస్ శాఖ పర్యాటకశాఖకు పూర్తిగా సహకారం అందిస్తుందన్నారు. షుటింగ్ పర్మిషన్లు కోసం, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం పర్యాటక శాఖ విధి విధానాలను రూపొందించాలని డీజీపీ సూచించారు. తద్వారా ఆయా కార్యక్రమాలకు భద్రత కల్పించడం పోలీస్ సిబ్బందికి సులభం అవుతుందన్నారు. ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం సినీ నిర్మాతలు ముందస్తుగా తెలియజేస్తే కార్యక్రమాలకు భద్రత కల్పించే సమయం దొరుకుతుందన్నారు.

సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టనునట్లు తెలిపారు. విదేశీ టూరిస్టులతో పాటు పాటు దేశంలో ఉన్న టూరిస్టులు విస్తృతంగా పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారని వారికి భద్రత కల్పించేందుకు టూరిస్ట్ పోలీసు అవసరం ఉందని తెలిపారు. ఆధ్యాత్మిక, మెడికల్, వినోదాత్మక పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చే వారి భద్రత కోసం టూరిస్ట్ పోలీసులను కేటాయించాల్సి ఉందన్నారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, మల్టీ జోన్ 2 ఐజీపీ తఫ్సీర్ ఇక్బాల్, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ గజరావు భూపాల్, రాచకొండ డీసీపీ ఇందిర, ఏఐజీ రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# "హర్ ఘర్ తిరంగా" ఉత్సాహ భరితమైన బైక్ ర్యాలీ....



### సీనియర్ కమాండెంట్ అర్విండ్ కుమార్....




**టీ మీడియా,ఆగష్టు 13, రామగుండం ప్రతినిధి:**హర్ ఘర్ తిరంగా 2025 (ఆగస్టు 02-15) యొక్క దేశవ్యాప్త వేడుకలను గుర్తించడానికి,సిఐఎస్ఎఫ్ యూనిట్ రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ (ఆర్ఎస్‌టిపిఎస్) బుధవారం,ఉత్సాహభరితమైన బైక్ ర్యాలీని నిర్వహించింది.సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అర్విండ్ కుమార్,"హర్ ఘర్ తిరంగా "2025 బైక్ ర్యాలీ సిఐఎస్ఎఫ్ఎస్ ఆర్ఎస్‌టిపిఎస్ రామగుండం గేట్ నం 02 నుండి ట్రైకోలర్‌ను మోసుకెళ్ళే అలంకరించిన బైక్‌లతో,దేశభక్తి నినాదాలు జపిస్తూ,దేశభక్తి ఉన్న సందేశాన్ని వ్యాప్తి చేశాడు,దేశభక్తి సందేశాన్ని వ్యాప్తి చేశాడు,పౌరులను తమ ఇళ్ల వద్ద జాతీయ జెండాను ఎగురవేయమని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ సిబ్బంది నుండి ఉత్సాహంగా పాల్గొనడం,అధిక ప్రజల మద్దతు లభించింది. ర్యాలీ గడిచేకొద్దీ పౌరులు చాలా ఉత్సాహంతో స్పందించారు, జెండాలు ఊపుతూ,ఉత్సాహంగా ఉన్నారు.ఈ కార్యక్రమం మన స్వేచ్ఛను జరుపుకోవడమే కాక, ఐక్యత,జాతీయ అహంకారం యొక్క స్ఫూర్తిని కూడా బలోపేతం చేసింది.ర్యాలీ 150 సిఐఎస్ఎఫ్ సిబ్బందిలో పాల్గొనడం,15 కిలోమీటర్ల దూర ప్రాంతాలను కవర్ చేసింది.

# ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

ఉప్పొంగిన ఆకేరు వాగువరంగల్ ఎన్డీఆర్ఎఫ్, గజ ఈతగాళ్లతో కలిసి పోలీసుల గాలింపు.

**విస్తారంగా వర్షాలు**

వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ములుగుజిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తుండగా చెరువులు, చిన్న నీటి వనరులు మత్తడిపోస్తున్నాయి. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం నారాయణపురం వద్ద ఆకేరు వాగులో పడి ఓ పశువుల కాపరి గల్లంతయ్యాడు. ఎన్డీఆర్?ఎఫ్ సిబ్బంది గజఈతగాళ్ల సాయంతో గాలింపు చేపట్టారు.సూర్యాపేట జిల్లా కోదాడలో లోతట్టు ప్రాంతాలైన షిరిడి సాయి నగర్, గణేష్ నగర్లతో పాటు పలు కాలనీవాసులను మున్సిపల్ సిబ్బంది ముందస్తుగా ఖాళీ చేయించారు. పెద్ద చెరువు వరద ముంపును దృష్టిలో పెట్టుకుని ప్రజలను చైతన్యపరిచారు. హైదరాబాద్‌లో భారీగా పడుతున్న వర్షాలకు భువనగిరి జిల్లాలో మూసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది.

**భీమలింగం వద్ద వరద ఉధృతి**

వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద ప్రమాదకరరీతిలో ఉధృతి కనిపిస్తోంది. పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి జనం అటువైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భువనగిరి జిల్లాలో రాచకొండ పోలీస్? కమిషనర్ సుధీర్ బాబు పర్యటించారు. బీబీనగర్ మండలం రుద్రవెల్లి సమీపంలో మూసీ వరదను పరిశీలించారు. పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సూర్యాపేట జిల్లా హుజూర్?నగర్‌లో వర్షాలకు ఎర్రవాగు పొంగిపొర్లుతుండటంతో రోడ్డుపైకి వరద చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నేరేడుచర్ల మండలం నరసయ్య గూడెంలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మంచిర్యాల జిల్లా తాండూరులోని రైల్వే అండర్ బ్రిడ్జి మునిగిపోయింది. భీమిని మండలం పెద్దపేట, రాజారం మధ్య వాగు ఉద్ధృతికి రాకపోకలు నిలిచిపోయాయి.

**ఏజెన్సీ ప్రాంతాల్లో పొంగిపొర్లుతున్న వాగులు**

ఎర్రవాగు, నల్లవాగు ఉప్పొంగి పొలాలను ముంచెత్తాయి. ఆసిఫాబాద్ సందీప్‌నగర్‌లో ఇళ్లలోకి వరద చేరింది. మంచిర్యాల జిల్లా మందమర్రిలోని కళ్యాణిఖని ఉపరితల గనిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. గనిలోని నీటిని తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో కుంటాల, పొచ్చెర గాయత్రీ జలపాతలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో వాగులు ప్రవహించడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత**

నిర్మల్ జిల్లా కడెం జలాశయానికి ఎగువ నుంచి భారీగా వరద చేరుతోంది. ఇన్‌ఫ్లో దృష్ట్యా అధికారులు దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం స్వర్ణ ప్రాజెక్టులోకి వరద నీరు చేరికతో నీటిని కిందకు వదులుతున్నారు. 24 గంటల్లో మరింత బలపడే అవకాశం

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం: సంచాలకులు నాగరత్న అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో 4 రోజులు భారీ వర్షాలు కురుస్తాయి24 గంటల్లో మరింత బలపడే అవకాశంభూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం,భద్రాద్రి, ఖమ్మం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం,సూర్యాపేట, భువనగిరి, మేడ్చల్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం,వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం,భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం జిల్లాలకు ఎరుపు రంగు హెచ్చరికలు,సూర్యాపేట, భువనగిరి, మేడ్చల్ జిల్లాలకు ఎరుపు రంగు హెచ్చరికలు,వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు ఎరుపు రంగు హెచ్చరికలు,ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం,కామారెడ్డి, సిద్దిపేట,హనుమకొండ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం,వరంగల్, జనగామ, మహబూబ్‌బాద్ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం,ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కామారెడ్డి జిల్లాలకు అరెంజ్ రంగు హెచ్చరికలు,నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం,పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం,నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ ఎల్లో రంగు హెచ్చరికలు.

# తెలంగాణవాసులకు రెడ్ అలర్ట్

**టి మీడియా,ఆగస్ట్ 13,హైదరాబాద్ బ్యూరో:** బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ అంతటికీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ డైరెక్టర్ నాగరత్న తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురంభీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ వార్నింగ్ జారీ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. రాష్ట్రమంతటా గురువారం కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వివరించారు. పశ్చిమ- మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో బుధవారం ఏర్పడనున్న అల్పపీడనం శుక్రవారం నాటికి మరింత బలపడనున్నట్లు వాతావరణశాఖ అంచనా వేస్తోంది.

**హైదరాబాద్‌లో భారీ వర్షం**

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో రాత్రి నుంచి వర్షం కురుస్తోంది. మియాపూర్, చందానగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం, బంజారాహిల్స్ ,జూబ్లీహిల్స్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, సికింద్రాబాద్, చిలకలగూడ, మారేడుపల్లి, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, ముషీరాబాద్, కవాడీగూడ, దోమలగూడ, అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పురా సైదాబాద్, చంపాపేట్, సరూర్‌నగర్ వానలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో నెమ్మదిగా వాహనాలు కదులుతున్నాయి. రోడ్లపైకి నీరు చేరడంతో ట్రాఫిక్? అంతరాయం ఏర్పడింది.ములుగు జిల్లా వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. వాతావరణ శాఖ హెచ్చరికతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేసింది. ములుగు జిల్లాకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ హెచ్చరికలు జారీన నేపథ్యంలో జిల్లా కలెక్టర్? దివాకర్ ముందస్తుగా అప్రమత్తత చర్యలు చేపట్టారు.

**నీట మునిగిన పంట పొలాలు**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షం కుస్తుంది. మంచిర్యాల, కుమురంభీం జిల్లాల్లో అత్యధికంగా 23 సెం.మీ వర్షపాతం నమోదైంది. జిల్లాలోని తాండూరులోని రైల్వే అండర్ వంతెన నీట మునిగింది. ముందస్తు జాగ్రత్తగా రైల్వే గేటును అధికారులు మూసివేశారు. భీమిని మండలం పెద్దపేట, రాజారం మధ్య వాగు ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచాయి. చిన్నతిమ్మాపూర్? వద్ద ఎర్రవాగు ఉప్పొంగింది. మరోవైపు నల్లవాగు ఉప్పొంగడంతో పంట పొలాలు నీట మునిగాయి.

**జిల్లాల వారీగా వర్షపాతం నమోదు ఇలా**

మంచిర్యాల 23.3 సెం.మీ.కుమురంభీం 23.3 సెం.మీ.ఆదిలాబాద్ 23.3 సెం.మీ.కన్నెపల్లి (మంచిర్యాల) 23.3సెం.మీ.,భీమిని (మంచిర్యాల) 22.6సెం.మీ, రెబ్బెన (కుమురంభీ) 22సెం.మీ,తాండూరు (మంచిర్యాల) 18.2సెం.మీ, చిట్యాల (భూపాలపల్లి) 18సెం.మీ,మంగపేట (ములుగు) 16.4సెం.మీ,నెన్నెల (మంచిర్యాల) 14.6 సెం.మీ, గిన్నెదారి (కుమురంభీం)14.6సెం.మీ,జంబుగ (కుమురంభీం) 13.8సెం.మీ, జంకాపుర్ (మంచిర్యాల)13.7సెం.మీ,రేగొండ (భూపాలపల్లి)13.3సెం.మీ, కుంచవల్లి (కుమురంభీం)12.7సెం.మీ,బెల్లంపల్లి (మంచిర్యాల) 12.6 సెం.మీ, పెద్దకోడూరు(సిద్దిపేట) 12సెం.మీ.

**తేరుకుంటున్న కాలనీ వాసులు**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వర్షం దంచికొడుతోంది. దీంతో వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. తిర్యాని మండలం మాణిక్యపూర్‌వాగు ఉద్ధృతికి రాకపోకలు నిలిచాయి. ఆసిఫాబాద్‌లోని సందీప్‌నగర్‌లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్?లో కురిసిన భారీ వర్షాల వరద ముంపు నుంచి కాలనీవాసుసు తేరుకుంటున్నారు. మైసయ్యనగర్, డీకేనగర్, ఎన్టీఆర్ నగర్, శివనగర్ కాలనీల్లో వరగ కాస్త తగ్గుముఖం పట్టింది. వరద తగ్గడంతో పునరావాస కేంద్రాల నుంచి కాలనీ వాసులు ఇంటికి చేరుకుంటున్నారు.

**నిండు కుండలా మారిన నాగార్జున సాగర్**

నాలుగైదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నాగార్జున సాగర్? జలశాయం నిండుకుండలా మారింది. ప్రాజెక్టులో 24 గేట్లు ఎత్తి నీటి విడుదల చేస్తున్నారు. ఇన్‌ఫ్లో 1,74,533 క్యూసెక్కులుగా ఉంటే ఔట్‌ఫ్లో 2,33,041 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 589.30గా ఉంది. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా నీటినిల్వ 309.95 టీఎంసీలకు చేరింది.

**భారీగా వచ్చి చేరుతున్న వరద నీరు**

శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద స్థిరంగా ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2,10,286 క్యూసెక్కులు ఉండగా శ్రీశైలం నుంచి ఔట్‌ఫ్లో 2,09,533 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,590 క్యూసెక్కులు నీటిని వదులుతున్నారు. నాలుగు స్పిల్ వే గేట్ల ద్వారా 1,08,628 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 204.35గా ఉంది.

**ప్రాజెక్టులకు పోటెత్తుతున్న వరద :** శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 16,027 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 551 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి సామర్థ్య 20.17 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి సామర్థ్యం 13.71 టీఎంసీలకు చేరింది. నిర్మల్ జిల్లా కడెం జలాశయానికి వరద నీరు చేరుతోంది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా ప్రస్తుతం 695.300 అడుగులకు చేరింది. ఇన్‌ఫ్లో 3242 క్యూసెక్కులుగా ఉంది. కడెం జలాశయం 2 గేట్ల ద్వారా దిగువకు 12,135 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా సింగూరు ప్రాజెక్టుకు వరద నీరు కొనసాగుతుంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 4,638 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 633 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి సామర్థ్యం 22.145 టీఎంసీలకు చేరింది.

# రాష్ట్రంలో భారీ వర్షాలు

### - అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
### -లోతట్టుప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు

ఏర్పాటు చేయాలని సూచించారు. ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లకూడదన్నారు. కంట్రోల్‌రూమ్ టోల్‌ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 425 0101లో సంప్రదించాలని కోరారు. కాల్వలు, వాగులు, కల్వర్టుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సహాయ చర్యల కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సిద్ధంగా ఉండాలని మంత్రి అనిత ఆదేశించారు.రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తోన్న దృష్ట్యా ప్రజల ఆస్తి, ప్రాణ రక్షణకు రెవెన్యూ అధికార యంత్రాంగం, సిబ్బంది, ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రకాశం బ్యారేజ్?కు వరద నీరు పోటెత్తినందున రెవెన్యూ అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని మంత్రి సూచించారు.ముంపు కాలనీల్లో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని అవసరం అయితే ప్రజలను ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించేందుకు రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజల సహాయార్థం విజయవాడ కలెక్టరేట్?లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో హెల్ప్ లైన్ నెంబర్ 9154970545 కు కాల్ చేసి ప్రజలు సమస్యలు తెలియజేయవచ్చని మంత్రి అనగాని వివరించారు.అయితే ప్రస్తుతం బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. 48 గంటల్లో ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా మీదుగా కదిలే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు సూచించారు. రాగల 24 గంటల్లో దక్షిణకోస్తాలో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉత్తరకోస్తాలో పలుచోట్ల తేలికపాటి వర్షాలు, రెండుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయన్నారు. అలాగే తీరం వెంబడి గంటకు 35-45 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు.




## ఖమ్మం టి మీడియా అడ్మిని స్ట్రేటివ్ ఆఫీస్ లో ఛానల్ ప్రారంభం చేసిన టి మీడియా కుటుంబ సభ్యులు